పోలింగ్ కేంద్రాల పరిశీలన

లక్షెట్టిపేట, మే 9 : లక్షెట్టిపేట పట్టణంతో పాటు మండలంలోని చందారంలోని పలు పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ గురువారం పరిశీలించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల నేపథ్యంలో కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంట లక్షెట్టిపేట సీఐ నరేందర్, ఎస్ఐ చంద్రకుమార్ ఉన్నారు.

సౌకర్యాలు కల్పించాలి

కెరమెరి, మే 9: మోడల్ పోలింగ్ కేంద్రంలో తగిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని డీఎల్పీవో ఉమర్ హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని కెస్లాగూడలో ఎంపిక చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు, సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణారావు, ఎంపీవో మహ్మద్ అమ్జద్ తదితరులు పాల్గొన్నారు.

వైశాఖ మాసం పూజలు

మంచిర్యాల ఏసీసీ, మే 9: మంచిర్యాల విశ్వనాథ ఆలయంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి వైశాఖ మాస ఉత్సవాలను గురువారం ఆలయ కమిటీ, మంచిర్యాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ నాయకులు సిరిపురం రాజేశం, ముక్తా శ్రీనివాస్, కొంకముట్టి వెంకటేశ్వర్లు, పుల్లూరి బాల మోహన్, అర్చకులు,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం వద్దు

దండేపల్లి, మే9 : పల్లె అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం చేయవద్దని మంచిర్యాల డీపీవో వెంకటేశ్వర్లు అన్నారు. దండేపల్లి మండల కేంద్రంతోపాటు గుడిరేవు జీపీని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో నర్సరీ, డంప్ యార్డు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో శ్రీనివాస్, జీపీ కార్యదర్శి శ్రీలత, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మెలకువలు పాటించాలి

కెరమెరి, మే 9: ఆయిల్ పాం సాగులో రైతులు వేసవికాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని, మెలకువలు పాటించాలని ఉద్యాన వన శాఖ జిల్లా అధికారి వెంకటేశం అన్నారు. గురువారం కెరమెరి మండలంలో పర్యటించి రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పాం మొక్కలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట గంగుల కిరణ్, రైతులు కేంద్రే బాలాజీ, మడవి మహదు తదితరులు ఉన్నారు.

ఇంటి నిర్మాణ సామగ్రి పేరిట మోసం

లక్షెట్టిపేట, మే 9 : ఇంటి నిర్మాణానికి ఇటుక, సిమెంట్ ఇస్తామని మహిళను మోసం చేసి నగదు ఎత్తుకెళ్లిన ఇద్దరు నిందితులు లక్షెట్టిపేట పోలీసులకు చిక్కారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..లక్షెట్టిపేట మండలం రంగపేటకు చెందిన కునారపు లచ్చవ్వ ఇంటి నిర్మాణం చేపట్టింది. లచ్చవ్వ భర్త బయటకు వెళ్లడం చూసి ఆమె వద్దకు ఓ వ్యక్తి వచ్చాడు. ఇంటి నిర్మాణం కోసం ఇటుక, సిమెంట్ వేసే వాళ్లమని చెప్పి 'నీ భర్త రూ.25 వేలు ఇవ్వమన్నాడు' అని చెప్పాడు. లచ్చవ్వతో ఫోన్‌లో మాట్లాడించారు. ఫోన్‌లో మాట్లాడింది భర్తే అని నమ్మిన లచ్చవ్వ నిందితులకు రూ.24 వేలు ఇచ్చింది. సాయంత్రం ఇంటికి వచ్చిన భర్త విషయం తెలుసుకొని వెంటనే లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుల కోసం గాలిస్తుండగా గురువారం కరీంనగర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. ఎస్ఐ చంద్రకుమార్ వారిని విచారించగా నేరం అంగీకరించారు. వారి వద్ద నుంచి రూ. 24వేలు బైక్‌ను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ నరేందర్ మీడియాకు వెల్లడించారు. గతంలో ఇదే తరహా నేరాలు చేసి జైలుకు వెళ్లారని తెలిసింది.

రేషన్ బియ్యం పట్టివేత

కాగజ్‌నగర్, మే 9: కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామం నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వ్యాన్‌ను విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం పట్టుకున్నారు. కరీంనగర్ విజిలెన్స్ సీఐ అనిల్ కుమార్, స్థానిక ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు శ్రీనివాస్, శ్యాంలాల్ పక్క సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేసి 122 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. నిందితులు ఆరీఫ్, ఇసాక్‌పై కేసు నమోదు చేసి బియ్యం, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా

వేమనపల్లి, మే 9 : వేమనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి తెలిపారు. సభ్యులు హాజరు కాకపోవడంతో కోరం లేక సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు. మళ్లీ సమావేశం నిర్వహించే తేదీని వెల్లడిస్తామని పేర్కొన్నారు.

కోటపల్లి : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్‌లో బీఆర్ఎస్ తరపున ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ (టీఎస్) నాయకులు

తాండూర్: బోయపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

కాంగ్రెస్‌ను నమ్మితే బతుకులు ఆగమైతయ్..

- మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు
- గిరిజనగూడేల్లో మండుటెండలో ప్రచారం..

దండేపల్లి, మే 9: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బతుకులు ఆగమైతామని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు పిలుపునిచ్చారు. గురువారం దండేపల్లి మండలంలోని నాయకపు గూడెం, కంచరబాయి, మామిడిగూడెం, దమ్మన్నపేట గిరిజన గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గిరిజన గూడాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. గూడేలు, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అనిల్, బీఆర్ఎస్ నాయకులు గోళ్ల రాజమల్లు, గొట్ల భూమన్న, వెంకటరమణ, అజయ్, రాకేశ్, అఖిల్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులున్నారు.

పని చేసే నాయకుడికే పట్టం కట్టాలి

లక్షెట్టిపేట, మే 9 : పనిచేసే నాయకుడికే పట్టం కట్టాలని, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మంచిర్యాల మాజీ ఎమ్మె ల్యే నడిపల్లి దివాకర్‌రావు ఓటర్లను అభ్యర్థించారు. లక్షెట్టిపేట పట్టణంలోని 2, 13వ వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ప్రజలను మభ్యపెట్టి హామీలిచ్చిన కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే మళ్లీ మనం కష్టాలను తెచ్చుకున్నవాళ్లమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ నల్లాస్రు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ మెట్టు కల్యాణి రాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, నాయకులు బోడ సతీశ్‌రెడ్డి, ముత్తె తిరుపతి, చాంద్‌పాషా, ఇంతియాజ్, కలీం తదితరులు ఉన్నారు.

రంగపేట గ్రామంలో.. మండలంలోని రంగపేటలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిప్పకుర్తి నారాయణ, మహేందర్‌రెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ (టీఎస్) నాయకుల ప్రచారం..

చెన్నూర్, మే 9: పెద్దపల్లి ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాదిగ, ఉపకులాల ప్రజలకు ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా ఇన్‌చార్జి తగరం మధురాజ్ పిలుపునిచ్చారు. చెన్నూర్‌లో బీఆర్ఎస్ పార్టీ తరపున గురువారం గడపగడపకూ ఎన్నికల ప్రచారం చేశారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు వ్యతిరేకంగా పని చేస్తున్నాయని ఆరోపించారు. ఆ పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ (టీఎస్) నాయకులు శ్రావణ్, ప్రశాంత్, శ్యాం, శేఖర్, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్‌నే గెలిపించాలి

కోటపల్లి, మే 9 : మండలంలోని వెంచపల్లి, సూపాక, జనగామ, ఆలుగామ, రొయ్యలపల్లిలో బీఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు మారి శెట్టి విద్యాసాగర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తరపున ఇంటింటా ప్రచారం చేశారు. అకాల వర్షంతో రైతులు నష్టపోతే పరామర్శించే నాయకుడు కాం గ్రెస్ పార్టీలో లేడని, ఆ పార్టీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షులు ఆసంపల్లి సంపత్ కుమార్, సాదిక్, నాయకులు లక్కం ఆనంద్, కొడిశెట్టి రాజు, బొడ్డు మల్లయ్య, అంగ మల్లయ్య, గడ్డం పున్నం, నిట్టూరి సాగర్, నూతన్, సురేశ్, కుమ్మరి సురేందర్, ప్రేంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి మున్సిపాలిటీలో..

మందమర్రి, మే 9: ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌నే గెలిపించాలని కోరుతూ మంద మర్రి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు మూడవ జోన్, 13వ వార్డు స్టేషన్ రోడ్డు కాలనీల్లో బీఆర్ఎస్ మహిళా నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బొట్టు పెడుతూ ఓటర్లను అభ్యర్థించారు. మార్కెట్ ఏరియా, పాలచెట్టు ఏరియా, పాత బస్టాండ్, రామన్ కాలనీ, విద్యానగర్, శాంతినగర్ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచార కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, బడికెల సంపత్, బండారు సూరిబాబు, ఒడ్నాల శంకర్, అనిల్ కుమార్, డీ నవీన్, రమేశ్, మహిళా నాయకులు తోకల నిరోష, లలిత, సులోచన, రమ, శారద, రోజ, అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోసాల కాంగ్రెస్‌ను ఓడించాలి

తాండూర్, మే 9 : ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌ను ఓడించాలని బోయపల్లి ఎంపీటీసీ, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి పిలుపునిచ్చారు. మండలంలోని బోయపల్లితో పాటు పలు గ్రామాల్లో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఆమె గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రుకుం ప్రసాద్, వేల్పుల శంకర్, కొమ్మ మల్లేశ్, దాడి బాలాజీ, మిట్ట నారాయణ, మాసాడి పురుషోత్తం, ఇస్తారి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. తాండూర్ మాజీ జడ్పీటీసీ మంగపతి సురేశ్‌బాబు ఆధ్వర్యంలో సుభద్ర కాలనీ, కొత్తగుడిసెలు కాలనీలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింటు, సంతోష్, ఈక్బాల్, ఆసిఫ్, బషీర్, శివ, నవీన్, వంశీ, కార్యకర్తలు పాల్గొన్నారు. కిష్టంపేటలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోమాస తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ సుమన్, జాడి పోశం, బీఆర్ఎస్వీ నాయకులు భరత్ కుమార్, వెంకటేశ్, విల్సన్, సచిన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామగ్రామానా ప్రచారం..

కాసిపేట, మే 9 : కాసిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీలు కొండబత్తుల రాంచందర్, అక్కెపల్లి లక్ష్మి, మాజీ సర్పంచ్ ఆడె బాదు, ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, బీఆర్ఎస్ కార్యదర్శి మోటూరి వేణు, గ్రామ అధ్యక్షుడు అగ్గి సత్తయ్య, లంక లక్ష్మణ్, చింతల భీమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంటెంకి వాసుదేవ్, మడిపల్లి తిరుపతి, ఉస్కమల్ల గోపాల్, దుర్గం శేఖర్, సుశీల తదితరులు పాల్గొన్నారు. దేవాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. లంబాడీతండా(డీ)లో మాజీ సర్పంచ్ అజ్మీరా తిరుపతి, ఉప సర్పంచ్ రాజేశ్, గ్రామ అధ్యక్షుడు అజ్మీరా దేవిలాల్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం చేశారు.

20 వేల ఉద్యోగాలిచ్చింది బీఆర్ఎస్సే

శ్రీరాంపూర్, మే 9 : సింగరేణిలో 20 వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించి ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని నస్పూర్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య పేర్కొన్నారు. గురువారం నస్పూర్ శ్రీరాంపూర్ ఏరియా 16, 17 వార్డులు గాంధీనగర్, హిమ్మత్‌నగర్‌లలో వాడ వాడలా, ఇంటింటా నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్ రావు, టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకుడు కే సురేందర్‌రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. కార్మికుడి బిడ్డగా, కార్మికుడిగా పనిచేసిన బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సింగరేణి స్థలంలో నివాస ఉంటున్న కార్మిక కుటుంబాలకు పట్టాలు, రూ.10 లక్షల వడ్డీలేని గృహ రుణాలు, క్వార్టర్లకు ఉచిత విద్యుత్, ఏసీ సౌకర్యం, కార్పొరేట్ వైద్య సదుపాయాన్ని కేసీఆర్ సర్కారు కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంట జగ్గయ్య, టీబీజీకేఎస్ కేంద్ర నాయకులు బండి రమేశ్, పానగంటి సత్తయ్య, పొగాకు రమేశ్, అన్వేష్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్, నాయకులు రఫీక్‌ఖాన్, రాజు నాయక్, బూరుగు సత్తయ్య, రాజేశ్వర్‌రెడ్డి, ఎల్లయ్య, సురేశ్‌గౌడ్, పెర్క సత్తయ్య, రవిగౌడ్, పెట్టం నరేశ్, కొండపర్తి శంకర్ తదితరులున్నారు.

శ్రీరాంపూర్ 6వ వార్డు ఆర్మే 8 కాలనీలోప్రచారం

బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ నస్పూర్ మున్సిపాలిటీ పరిధి 6వ వార్డు ఆర్మే 8కాలనీ, భగత్‌సింగ్‌నగర్‌లో మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి, వార్డు అధ్యక్షుడు గోపతి తిరుపతి, కార్యదర్శి సందనవేన మల్లేశ్, బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాములు, రమేశ్, లచ్చన్న పాల్గొన్నారు.



దండేపల్లి : కంచరబాయి గ్రామంలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



శ్రీరాంపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు



లక్షెట్టిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

మందమర్రిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు

కాసిపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సక్కునే గెలిపించాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్
- బెజ్జూర్ మండలంలో ఇంటింటా ప్రచారం

బెజ్జూర్, మే 9 : ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరుతూ గురువారం ఎమ్మెల్సీ దండె విఠల్ మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని ప్రతి షాపులోని యజమానులను కలిసి బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. హామీల పేరుతో కాంగ్రెస్ చేసిన మోసాలను తెలియజేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సక్కును ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాయిని భాగ్య, బీఆర్ఎస్ నాయకులు ఖాజా సమీయొద్దీన్, సామల రాజన్న, రంగు సురేశ్ గౌడ్, మేర్గు రమేశ్, మహేశ్, రాణా ప్రతాప్, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

ఆసిఫాబాద్ టౌన్, మే 9: ఆదిలాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరుతూ ఆసిఫాబాద్ మండలంలోని రహపల్లి, సిరియన్ మోవాడ్, అవుడం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జాబరి రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ అలిబిన్ హైమద్,మాజీ సర్పంచ్‌లు పెద్దపల్లి శ్రీనివాస్, బలరాం నాయక్, భీమేశ్, బాబురావు, నాయకులు సురేశ్, మోహన్, మల్లేశ్, ఆశన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన మండలంలో..

రెబ్బెన, మే 9: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్ రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ ఎంపీపీ గజ్జల సత్య నారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్ గౌడ్, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అన్న పూర్ణ అరుణ, మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబురావు, మాజీ సర్పంచ్‌లు పోటు సుమలత, తోట లక్ష్మణ్, బొమ్మినేని అహల్యాదేవి, బీఆర్ఎస్ నాయకులు కడతల మల్లయ్య, గుంపుల విమలేశ్, అక్కేవార్ దయాకర్, లావుడ్యా సుబ్బారావు, కుమ్మరి మల్లేశ్, పంబాల శ్రీనివాస్, పరికిపండ్ల శ్రీనివాస్, ఆసిఫ్, గణేశ్, ప్రతాప్, సంగెం శంకర్, రవీందర్‌గౌడ్, డీ.రవీందర్, కృష్ణ, అజయ్‌జైస్వాల్, తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, దుర్గారావు, మణిక్యాలరావు, మన్యం పద్మ, దుర్గం తిరుపతి, మోడెం తిరుపతిగౌడ్, కార్యకర్తలున్నారు.

జన్నారం మండలంలో జాన్సన్ నాయక్ ప్రచారం..

జన్నారం, మే 9 : ఆదిలాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరుతూ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలో రోటిగూడ, మహ్మదాబాద్, కిష్టాపూర్, ఇందన్‌పెల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను వివరించారు. కలమడుగు, మురిమడుగులో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, ఫజల్‌ఖాన్, మండల వైస్ ఎంపీపీ సుతారి వినయ్, దేవయ్య, విక్రమ్, కొమురెల్లి అశోక్, అభిలాష్‌రావు, ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

జన్నారం : ఇందన్‌పెల్లి అడవుల్లో ఉపాధి హామీకూలీలతో మాట్లాడుతున్న భూక్యా జాన్సన్‌నాయక్

ఆసిఫాబాద్ టౌన్ : రహపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

రెబ్బెన : ఖైర్‌గూడ గ్రామంలో..

72 గంటలు అప్రమత్తంగా ఉండాలి

రాజకీయ పార్టీలు సహకరించాలి

నస్పూర్, మే 9 : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13న జరిగే పోలింగ్‌కు ముందు 72 గంటల సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. గురువారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో డీసీపీ అశోక్‌కుమార్, అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో కలిసి ఇంటిలిజెన్స్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. పోలింగ్‌కు ముందు అవాంఛనీయ సంఘటనలు, ఎన్నికల ప్రభావిత అంశాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి జిల్లాలోని వైన్‌షాపులను మూసి ఉంచాలన్నారు. ఓటర్లకు నగదు పంపిణీపై సమాచారం అందితే వెంటనే వెళ్లి నగదును సీజ్ చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించాలన్నారు. బ్యాంకు ఖాతాల్లో రూ.లక్షకు మించి జరిగే లావాదేవీలను పరిశీలించాలన్నారు.

ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో డీసీపీ అశోక్‌కుమార్, ఆర్డీవో రాములుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు, బందోబస్తు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో కలిసి నోడల్ అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో నీడ, తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, దివ్యాంగుల కోసం కుర్చీలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్‌లు అందుబాటులో ఉంచాలన్నారు.

ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలి

- టీవీవీపీ కమిషనర్ అజయ్

లక్షెట్టిపేట, మే 9 : ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ సామాజిక దవాఖానను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు. ఓఆర్ఎస్‌తో పాటు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తెప్పించుకోవాలన్నారు. దవాఖానలో వైద్యం కోసం వచ్చిన రోగులను ప్రస్తుతం వైద్య సిబ్బంది అందజేసే సేవలను అడిగి తెలుసుకున్నారు. దవాఖాన వైద్యులతో పాటు సిబ్బంది పనితీరుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ కోటేశ్వర్, దవాఖాన సూపరింటెండెంట్ శ్రీనివాస్, డ్యూటీ డాక్టర్ సురేశ్, సిబ్బంది ఉన్నారు.

లక్షెట్టిపేటలో మాట్లాడుతున్న కమిషనర్ అజయ్

బెల్లంపల్లి దవాఖాన తనిఖీ..

బెల్లంపల్లి, మే 9 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ సూచించారు. పట్టణంలోని వంద పడకల దవాఖానను సందర్శించారు. రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ కోటేశ్వర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవి, వైద్యులు, నర్సింగ్ స